అడల్ట్స్ ఓన్లీ కథ! A

చిరుగాలీ చడి సేయకే.. స్పర్శామాత్రపు అనుభవం భీతిల్లి తుంది. వెన్నెల వేళా అప్పుడే వెళ్ళిపోవద్దు. అన భవాల దొంతర తల్లడిల్లు తుంది. కన్రెప్పల ఁధ్య నిలిచే అశ్రుముత్యమా నేల రాలిపోవద్దు. నా ప్రియ వల్లభుడి కోసం నువ్వుండాలి.

కనులు మూస్తే, ఏ రాసిన ఆ కన్నుల ముందు సాక్షా త్కారించే సుస్వప్నవ ా..కరిగిపోవద్దు. నీ స్వప్నంలో నేను సజీవమవ్వాలి.

నా మనోవల్లభుడి కోసం ను పడే ఆత్రం చూస్తున్నా? సిగ్గు తెరలు దాటి, అనుభవా దొంతర విప్పి, అనుభూ తుల దోసిట్లో, ఎదురుచూపు లోగిలిలో అతని స్పర్శ కోసమే.. నేను బ్రతుకుతున్న . మా తొలి కలయికకు సాక్షిగా నిలిచిన ఆ సముద్రం సాక్షిగా!

★ ★ ★

సముద్రంలోని అలలు తె లు తెరలుగా నవ్వుతూ తన పరిహ సిస్తున్నట్టు ఫీలయ్యాడు స్ఫూర్తి.

అతను బీచ్‌కు వచ్చి రెండ గంటలైంది. అలానే కూచుని తదేకంగా సము

ముచ్చర్ల రజనీశకుంతల

# స్పర్శ

ద్రాన్ని చూస్తున్నాడు. ఆకా శాన్ని తాకుతున్నట్టున్న సముద్రం ఘోష వింటు న్నాడు.

సముద్రం కూడా మాట్లా డుతుందా?

సముద్రానికి మనసు వుం ందా?

అంబరం, అర్ణవం కలిస్తే. ఆ దృశ్యం అబ్బుర మాత్రమే. అది తను తన స్ప తో కలిసి వస్తేనే...

ఎన్ని వందల వేన వేల అడ గులు వేసాడు తను తన స్పర్శతో కలిసి..!

ఈ సముద్రం సాక్షిగా.. ఆ కెరటాల సాక్షిగా ఇసుకలో కూచొని తను.. తన స్పర్శ..

రెండు కన్నీటి చుక్కలు అతని కనుకొలకులు దాటి, బుగ్గలను ముద్దాడి, నేలమీద రాలిపోయాయి.

అప్పుడే ఆటుగా వచ్చిన ఓ అల, స్ఫూర్తి పాదాలను తాకుతూ, అతను నేల రాల్చిన కన్నీటి చుక్కలను తనలో కలుపుకొని వెనక్కి వెళ్ళింది.

★ ★ ★

స్ఫూర్తికి స్పర్శ గుర్తొచ్చింది.

ఇప్పుడు తను వెళ్ళేవరకూ తనకోసం ఎదురు చూస్తూంటుంది. తను స్పర్శని చూడగలడా? తనకోసం ఎప్పుడూ ఎదుర్చూసే స్పర్శ.. తనకోసం చెంగు చెంగున పరుగెత్తుకొచ్చే స్పర్శ.. ఇప్పుడు.. తడుముకుంటూ..

షిట్... తల విదిల్చాడు.

అతని మనసు వెనక్కి వెళ్తోంది.


★ ★ ★

''స్పర్శా.. ఈ సముద్రాన్ని చూస్తుంటే నీకేమనిపిస్తోంది?'' ఇసుకలో ఆమె పక్కనే కూచొని అడిగాడు స్ఫూర్తి.

''ఏవండీ! నాకోసం మీరు ఏమైనా చేస్తారా?'' అడిగింది అతని ప్రశ్నకు బదులివ్వకుం డానే స్పర్శ.

''ఈ సము ద్రంలో దూకి చేపలు పట్టుకు రమ్మం టావా? నాకు ఈత రాదు. నీకు తగా చేపల వేపుడుగానీ, పులుసు గానీ కావాలంటే సెంటర్‌లో కొనుక్కొస్తాను. లేదంటే జాల రులను బ్రతిమలాడి ఫ్రెష్ చేపలు పట్టుకొస్తాను'' అన్నాడు భయం భయంగా స్పర్శ వంక చూస్తూ!

స్పర్శ స్ఫూర్తి వంక చూస్తూ, అతని భుజం మీద తల పెట్టి ''నాకు మిరపకాయ బజ్జీలు, ముంతకింద పప్పు తినాలని వుంది. మిరపకాయ బజ్జీల లోపల ఉన్న పాయ ముక్కలు పెట్టి, నిమ్మ





# బాడీలాంగ్వేక్‌లో దిట్ట ప్రాషితా భట్

ఎక్స్‌పోజింగ్ అనే అందమైన లింగ్ నుంచి నటిగా తన ట్రాక్‌ని ష కీతులవుతున్నారుట. అంతకంటే వ ప్రాషితా నాలుగు పెద్ద బేనర్స్ ఫిల్మ్ నటించనుంది. ఈ లిరిల్ సుందరి ఆ తెచ్చుకుంది. బాడీ లాంగ్వేజ్‌లో ఈ అలా అందాల్ని ఆరబోసే ఈమె ఇం కని అరచేతిలో అద్భుతంగా ఆవిష్కరించే ప్రాషితాభట్ మోడ ప్పుకుంది. ఇండస్ట్రీలో అంతా ఈమె అందం చూసి ఆశ్చర్యచ ందు ఈమె అమాయకత్వానికి ముచ్చటపడుతున్నారుట. కు సైన్ చేసిందిట. షారూఖ్, అభిషేక్ బచ్చన్ సరసన ఈమె క పాప్ సాంగ్స్ ఆల్బమ్స్‌లో కూడా నటించి మంచి పేరు మంచి దిట్టట. ఫొటోగ్రాఫర్స్‌కి ఏంకావాలో, ఎలా కావాలో స్ట్రీలో సంచలనానికి కేంద్రబిందువవుతుందంటున్నారు.

-విశ్రుత

కాయ రసం పిండి తింటూంటే.. నా సామిరంగా.. లాలా జలం అప్పుడే హైరేంజ్‌లో వూరుతుంది'' అంది స్పర్శ.

''మరి ముంతకింద పప్పు గురించి ఎక్స్‌ప్లెయిన్ చేయ లేదేంటి?'' అడిగాడు స్ఫూర్తి.

''తంతావేమోనని భయమేసి. మనం బీచ్‌కు వచ్చింది హాయిగా కబుర్లు చెప్పుకుంటూ సముద్రాన్ని చూడ్డానికా? ముంతకింద పప్పు, మిరపకాయ బజ్జీలు తినడానికా? అని అంటావేమోనని..''

ముద్దుగా స్పర్శ వంక చూసేడు స్ఫూర్తి. స్పర్శలో అతనికి చాలా విషయాలు నచ్చుతాయి. ఓసారి అమాయకంగా, యింకోసారి ఆరిందాలా, మరోసారి ఒద్దికగా..

''ఏంటీ.. తన్నాలా? వద్దా? అని ఆలోచిస్తున్నారా?'' అడిగింది స్పర్శ.

స్ఫూర్తి స్పర్శ చేతులు తన చేతిలోకి తీసుకున్నాడు. ఆ చేతిని తన పెదవులకు ఆన్చుకున్నాడు.

పొడవాటి వ్రేళ్లు, నాజూకైన వ్రేళ్ళు..

''స్పర్శా.. మరి కారం రాసిన మామిడికాయ ముక్కలు మరిచిపోయావేమిటి?'' అడిగాడు స్ఫూర్తి.

మామిడికాయ ముక్కలకు కారం ఉప్పూ అద్దుకొని, ఆ కాంబినేషన్‌లో తినడమంటే చాలా యిష్టం స్పర్శకు. ఆ విషయం తెలుసు స్ఫూర్తికి.

వాళ్ళిద్దరి పరిచయం ఈ బీచ్‌లోనే విచిత్రంగా జరిగింది. ఒంటరిగా రోజూ సముద్రం అందాలను చూస్తూ వుండేవాడు స్ఫూర్తి.

అప్పుడే పరిచయం అయింది స్పర్శ.

చిన్న పరిచయం.. ప్రణయమై.. పరిణయం వరకూ దారి తీసింది.

త్వరలో వాళ్ళ పెళ్ళికి ముహూర్తం నిర్ణయించబడింది.

★ ★ ★

''స్ఫూర్తీ.. ఈ సముద్రాన్ని చూస్తే ఏమనిపిస్తోంది?'' అడిగింది స్పర్శ.

''నీలా ఓ పట్టాన అర్థం కాని ద్రవపదార్థం అనిపిస్తుంది'' నవ్వుతూ అన్నాడు స్ఫూర్తి.

స్పర్శ స్ఫూర్తిని ఒక్కోసారి ''ఏవండీ..'' అంటుంది, మరోసారి ''స్ఫూర్తీ'' అని పేరు పెట్టి పిలుస్తుంది. ఇంకోసారి ''ఏరా స్ఫూర్తీ'' అంటుంది. అదేమిటని అడిగితే ''డిపెండింగాన్ మూడ్స్'' అంటుంది.

''కామెడీ కాదు, సీరియస్‌గా అడుగుతున్నాను'' స్పర్శ అంది.

''ఈ సముద్రం ఒడ్డున.. సముద్రంలోని అలలను చూస్తూ శోభనం చేసుకోవాలని అనిపిస్తోంది'' స్పర్శ ఒడిలో తలపెట్టి అన్నాడు తమాషాగా స్ఫూర్తి.

అతని తల ఆమె ఒడిలో వుంది. ఆమె నడుం ఒంపును చూసి టెంప్టయి అక్కడ వున్న మడతని పెదాలతో స్పృశిస్తూ, చేత్తో గీతలు గీయసాగాడు.


అతని మనసు అవగతమైంది. తల వంచి అతని నుదుట చుంబించింది. అది అతనికి అమృతప్రాయమే.

★ ★ ★

స్పర్శ, స్ఫూర్తిల పెళ్ళి జ గింది.
ఫస్ట్‌నైట్ ఏర్పాట్లు జరుగ తున్నాయి.
ఫస్ట్‌నైట్ ఎక్కడో తెలియ ు స్ఫూర్తికి.. అంతా సస్పెన్స్ అంటున్నారు.
మిడ్‌నైట్ ట్వెల్ థర్టీకి కా ు బయల్దేరింది. కారులో స్ఫూర్తి, స్పర్శ.. యిద్దరే.
స్పర్శే కారు డ్రైవ్ చేస్తోంది స్లోగా.

★ ★ ★

ఇరవై నిమిషాల తర్వాత ు రు సముద్రం ఒడ్డున ఆగింది. ఆ అర్ధ రాత్రి వేళ.. జన సంచారం ల ఆ సముద్రపు ఒడ్డున స్పెషల్ టెంట్..
ఆది ఆశ్చర్యమో.. విభ్రమమో.. సంతోషమో..
''స్ప..ర్శా..''
''యస్.. మైడియర్ హ ).. నాన్నతో చెప్పి, పట్టుబట్టి ఇక్కడ ఏర్పాటుచేసాను. కోడి కూసేవరకూ ఈ అలలు మనల్ని తట్టి లేపేవరకూ.. నం యిక్కడే వుంటాం.''



**పబ్లిసిటీ ట్రిక్**
ష్.. గప్‌చుప్.. నోకామెంట్.. ఈ స్టిల్‌లో కవ్వించినా... కనెక్కించినా
అంతా పబ్లిసిటీ కోసమేనట!
-విశ్రుత

తన వూపిరి తనకే స్పష్టం .. సముద్రపు అలల శబ్దం కన్నా స్పష్టంగా వినిపిస్తోంది. అలానే స్పర్శను చుట్టేసాడు.
ఆమె ప్రేమ ముందు అత ు మోకరిల్లేడు.

★ ★ ★

సముద్రం చిత్తరువులా మారింది.
సముద్ర కెరటాలు సంబ ంగా ఎగిరెగిరి పడుతున్నాయి. టెంట్ లోప క్యాండిల్ వెలుతురు అదోరకమైన కాంతితో మెరిసిపోతోంది.
టెంట్ లోపలికి వెళ్ళేక ంట్ క్లోజ్ చేసారు. ఇసుక మీద మెత్తటి పరుపు.
బయట్నుంచి అలల శబ్ద లయబద్ధంగా వినిపిస్తోంది. చల్లటి గాలి రివ్వున వి టెంట్‌ను చుట్టుముట్టింది.
''స్పర్శా.. ఒక్క చిన్నమ ట నా గొంతులో నుంచి బయటకు రావడమే లస్యం.. ఈ ఏర్పాట్లు చేయించావు. ప్రప ంచంలో సముద్రం ఒడ్డున యిలా శోభనం జరుపుకునే ంట మనమేనేమో'' ఆమె నడుం మీద చేయేసి అన్నాడ
ఆమె అతడ్ని మాట్లాడని ్వలేదు.
''కార్యశీలురు కాలయా ం చేయరు'' అంది అతని నడుం చుట్టూ చేయి వేసి అతడ్ని కేసి హత్తుకొంటూ.
సముద్ర కెరటాలను మిం న ఉధృతి వాళ్ళలో వుంది. ఆమె తెల్లటి శరీరం మీద చెమట ందువులు ముత్యాలై మెరిసి మెరిసి పోతున్నాయి.
స్ఫూర్తి తన పెదాలతో ఆ స్వేదాన్ని తరిమేసే ప్రయత్నం చేస్తున్నాడు. అక్కడ మళ్ళీ వేడి రాజుకుంటోంది.

★ ★ ★

అందమైన అనుభవాలను, అనుభవ వేద్యమైన అనుభూతులను గుండె గదిలో పదిల పర్చుకొని కారులో తిరిగొస్తుండగా ఓ విషాదం..
వాళ్ళ కారుని ఎదురుగా వస్తోన్న లారీ ఢీకొంది.
ఆ యాక్సిడెంట్‌లో చూపును కోల్పోయింది స్పర్శ.

★ ★ ★

తల విదిల్చాడు స్ఫూర్తి.
''నీ కళ్ళు చూస్తే చాలు.. మ మొత్తంగా శరీరాన్ని, మనసును ఆక్ర మించుకుంటోంది'' అనే తను.. యిప్పుడు స్పర్శ కళ్ళలోకి చూసి ఏమనగలడు.
తనను తానే ఓదార్చుకోలేని తను, స్పర్శను ఎలా ఓదార్చగలడు? ఓ అల వేగంగా వచ్చి స్ఫూర్తి పాదాలను తాకి మళ్ళీ వెనక్కి వెళ్ళింది.
స్ఫూర్తి లేచాడు. ఎంతో వేగంగా వచ్చి, తనను తాకి, వెనక్కి వెళ్ళిన అలలు.. మళ్ళీ పట్టుదలగా తనను తాకే ప్రయత్నం.. ఆ అలకు ఎంత ఓర్పు.. ఎంత పట్టుదల?
వెనుతిరిగాడు స్ఫూర్తి. ఆ అలలే తనకు ఓ జీవిత సత్యాన్ని చెప్పేయి.

★ ★ ★

''ఎవరూ.. ఎవరది.. స్ఫూర్తీ'' అడుగుల శబ్దం విని అడిగింది స్పర్శ మంచం మీదినుంచి లేచి.
ఆమె.. అతనూ.. స్పర్శా.. స్ఫూర్తీ..
''స్పర్శా.. నన్నెలా గుర్తించావు?'' అడిగాడు తెల్లవారుఝామున.
అప్పటికే రాత్రి నుంచి తెల్లవార్లూ యిద్దరూ ఒకరినొకరు జయించే ప్రయత్నంలో మమేకమైపోతూనే వున్నారు.
''ఈ స్పర్శ మీ స్పర్శను గుర్తుపట్టగలదు. నా మనసును తాకే స్పర్శ.. నా తనువులో, అణువణువులో గుర్తుండే స్పర్శ.. నా స్పర్శకు చూపులున్నాయి.. చేతలున్నాయి..'' చెప్పుకుపోతూ వుంది స్పర్శ.
''సారీ స్పర్శా.. యిన్నాళ్ళూ నిన్ను ఓదార్చలేక, నన్ను నేను ఓదార్చుకోలేక సతమతమయ్యాను. ఇకనుంచి ఆ అవసరం లేదు'' అన్నాడు స్ఫూర్తి ఆమెని గుండెకి హత్తుకుంటూ.
ఆ స్పర్శ యింకా వాళ్ళని స్పృశిస్తూనే వుంది. కంటిచూపు కన్నా, మనసు స్పర్శ గొప్పది కదూ! ☆